# 6

## మూల వాక్యము: మత్తయి 26:17-30

# ప్రభువు రాత్రి భోజనంలోని మూల పదార్థాలు

ప్రభువు రాత్రి భోజనములో ఉపయోగించే రొట్టె మరియు ద్రాక్షారసముల స్వభావమును గురించి కొన్ని సార్లు ప్రశ్నలు ఉద్భవింప వచ్చును. ప్రభువు బల్ల మీద ఏమి ఉండాలి?

### రొట్టె

యేసు ప్రభువు రాత్రి భోజనమును స్థాపించినప్పుడు, ఆయన పస్కా రొట్టెను ఉపయోగించాడు. పస్కా సమయములో మరియు ఇతర సమయలలో పులియని రొట్టె ఉపయెగించబడినట్లు ధర్మశాస్త్రము చాలా ప్రత్యేకముగా తెలిపినది. రొట్టెను గురించి రెండు విధములుగా, బైబిల్ మరియు బైబిలేతర మూలాలనుండి మనము నేర్చుకొనగలము.

పాలస్తీనాలో ఎక్కువగా రొట్టె గోదుమలతో తయారు చేయబడుతుంది. యాజకులను ప్రతిష్ఠించునప్పుడు పులియని రొట్టెను ఉపయాగించేవారు (నిర్గమకాండము 29:1, 2). ఇతర ఉద్దేశములకొరకు బార్లీ (సంఖ్యాకాండము 5:15) మరియు జొన్నలు ఉపయోగించేవారు (యెహెజ్కేలు 4:9). రెండు రాళ్ళమధ్య గింజలనుంచి చేతితో విసరుటం లేదా మరలో పిండి చేయడం జరిగేది, రాతిమరను జంతువులచే త్రిప్పించేవారు.

ఐగుప్తీయులు (నిర్గమకాండము 8:3) మరియు ఐగుప్తును విడిచినప్పుడు ఇశ్రాయేలీయులు (నిర్గమకాండము 12:34) పిండి పిసికే పాత్రలను ఉపయోగించారు. సాధారణముగా రోజు తినే రొట్టెను కాల్చుటకు ముందురోజు పిండి, నీరు మరియు పులియజేసే పదార్థములను పిండి పిసికే పాత్రలో కలిపేవారు. పిసికిన లేదా ముద్దను పలుచని, గుండ్రని రొట్టెగా చేస్తారు. పులియబెట్టే పదార్థం వలన రొట్టె పొంగిన తర్వాత దానిని కాల్చేవారు. పస్కా రొట్టెను ఇలా చేసేవారు కాదు, ఇశ్రాయేలీయులు త్వరపడి ఐగుప్తును విడచిన కారణము వలన పులియకుండా పస్కారొట్టెను చేసేవారు లేదా కాల్చేవారు.

పాత నిబంధన కాలంలో రొట్టెను చేయుటకు మూడు పద్ధతులు ఉపయోగించబడినవి:

- రాళ్ళ మధ్య మంటబెట్టి వేడిచేసేవారు, రాళ్ళు వేడెక్కినప్పుడు రాళ్ళనుండి బూడిదను తీసి పిసికిన రొట్టెను వాటిపై ఉంచుతారు.
- రొట్టెను కాల్చే పాత్రలో పిసికిన పిండి ముద్దను ఉంచేవారు, ఆ పాత్ర లోహంతో లేదా మట్టితో చేయబడింది. ఈ పిసికిన ముద్దను మంటపై ఉంచి వండేవారు.
- నేలను త్రవ్వి లేదా నేలపై రాళ్ళను ఉపయోగించి పూర్తిగా మూయబడిన ఓవెన్‌ను తయరు చేసేవారు. పిసికిన ముద్దను పెనముపై ఉంచి ఓవెన్‌పై ఆ పెనము ఉంచి కాల్చేవారు.

*Massot* అనబడిన పస్కా రొట్టెను పులియని పిండితో తయారు చేయబడేది. పస్కారొట్టెను గురించి "మోషే" ద్వార దేవుడు ఈలాగు బోధించెను:

> “ఏడు దినములు పులియని రొట్టెలను తినవలెను. మొదటి దినమున మీ యిండ్లలోనుండి పొంగనిది పారవేయవలెను. మొదటి దినము మొదలుకొని యేడవ దినము వరకు పులిసినదానిని తిను ప్రతి మనుష్యుడు ఇశ్రాయేలీయులలోనుండి కొట్టివేయబడును” (నిర్గమకాండము 12:15).
>
> “ఏడు దినములు మీ యిండ్లలో పొంగినదేదియును ఉండకూడదు” (నిర్గమకాండము 12:19ఎ).
>
> “పులియని వాటినే యేడు దినములు తినవలెను. పులిసినదేదియు నీయొద్ద కనబడకూడదు. నీ ప్రాంతములన్నిటిలోను పొంగినదేదియు నీయొద్ద కనబడకూడదు” (నిర్గమకాండము 13:7).
>
> “నీ ప్రాంతములన్నిటిలో ఏడు దినములు పొంగినదేదైనను కనబడకూడదు” (ద్వితీయోపదేశకాండము 16:4ఎ).

ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచినప్పుడు దేవుడు చెప్పినట్లు చేసిరి. “కాబట్టి ప్రజలు తమ పిండిముద్దను తీసికొని, అది పులియక మునుపే పిండి పిసుకు తొట్లతో దానిని మూటకట్టుకొని, తమ భుజములమీద పెట్టుకొనిపోయిరి” (నిర్గమకాండము 12:34). ఎర్ర సముద్రమును దాటిన తర్వాత సుక్కోతుకు వచ్చుచున్నప్పుడు, వారు వారి పులియని రొట్టెలను చేసుకొనిరి:

> వారు ఐగుప్తులో నుండి తెచ్చిన పిండి ముద్దతో పొంగని రొట్టెలుచేసి కాల్చిరి. వారు ఐగుప్తులోనుండి వెళ్ళగొట్టబడి తడవుచేయలేకపోయిరి గనుక అది పులిసి యుండలేదు (నిర్గమకాండము 12:39).

పిండిని అర్పించునప్పుడు వాటిలో ఉండవలసిన వాటిని కూడ దేవుడు ప్రత్యేకముగా చెప్పాడు.

> ఒకడు యెహోవాకు నైవేద్యము చేయునప్పుడు అతడు అర్పించునది గోధుమ పిండిదై యుండవలెను. అతడు దానిమీద నూనెపోసి సాంబ్రాణి” వేయవలెను (లేవీయకాండము 2:1).

పిండితో రొట్టె చేసినట్లైతే అది “మంచిదై, పులియనిదై, నూనెతో కలిపినదై” (లేవీయకాండము 2:5; చూడు వచనం 7; నిర్గమకాండము 29:40) మరియు తేనెలేనిదైయుండవలెను (లేవీయకాండము 2:11).

యాజకులుగా ప్రతిష్ఠింపబడునప్పుడు రొట్టె నూనెకలిసినదియు పొంగనిదియునైన గోధుమ పిండిదై యుండవలెను (నిర్గమకాండము 29:1, 2, 23). అది పులియకుండ ఉండవలెనని తప్ప పస్కా రొట్టెలోని వాటిని గూర్చి యింకేమీయూ చెప్పలేదు.

ప్రభువు రాత్రి భోజనములో పులిసిన రొట్టెను ఉపయోగించుటను గూర్చి ఏమిటి? మనము ద్రాక్షారసము గాక ఇతర రసములను ఉపయోగించం – “ద్రాక్షారసము” అను మాటకు అర్థం అది యేసుచే ఉపయోగించబడిన పానీయం అదే – అలాగైతే యేసు ఉపయోగించిన రొట్టెలాంటి రొట్టెనే ఉపయోగించడంవలన క్షేమంగా ఉండును కదా?

యేసు పులియని రొట్టెను మరియు ద్రాక్షారసమును ఉపయోగించాడని మనకు

తెలుసు. అప్పుడు శ్రేష్ఠమైన విధానము, పులియని రొట్టె మరియు ద్రాక్షారసమును మనము ఉపయోగించాలి. ఆయన ఉపయోగించిన అలాంటి రొట్టె మరియు పానము ఉపయోగించి ఎందుకు క్షేమముగా ఉండకూడదు?

## ద్రాక్షారసము

యేసు ఉపయోగించిన "ద్రాక్షారసము" ఎలాంటిది? ద్రాక్షారసము తప్పక ఉపయోగించాలా? ద్రాక్షసారాయి అంగీకరించబడుతుందా? అది నీటితో పలుచన చేయాలా? ద్రాక్ష రుచిని కలుగజేయు లేదా కోలా పానీయము సరిపోతుందా? ద్రాక్ష మరియు యాపిల్ కలిపిన లేదా ఇతర రసాలు సరిపోతాయా?

పాలస్తీనాలో ద్రాక్ష చెట్లు పెంచబడేవి. వాటినుండి ద్రాక్షరసము సంగ్రహింపబడేది. ఈ కారణాన, "ద్రాక్షరసము" అను పదము ద్రాక్షచెట్ల రసమునకు సంబంధించి అది పులియబెట్టి గాని పులయబెట్టకుండుగాని ఉపయోగించబడేది. ద్రాక్ష సారాయే అనే అర్థము[1] అనే నిర్ధారణ పొరపాటౌతుంది. *Ampelos* అనగా "*ద్రాక్ష, ద్రాక్ష రసము*"[2] అని అర్థము. గ్రీకులో ద్రాక్ష పండ్లరసము సాధారణముగా ద్రాక్షరసమని అర్థమిస్తున్నందున "ద్రాక్షరసము" అనగా ద్రాక్షపండ్ల రసము (ప్రకటన 14:18).

పాత నిబంధన ధర్మశాస్త్రము ప్రకారము గొఱ్ఱెపిల్లను మరియు పులియని రొట్టెను భుజించుట మాత్రమే గాని భోజనపు సమయములలో త్రాగుటకు సంబంధించి ప్రత్యేకించి చెప్పబడలేదు. యేసు కాలానికి పస్కాను భోజనములో నాలుగు ద్రాక్షరసపు గిన్నెలుండేవని సాధారణముగా చెప్పవచ్చును.

ప్రభువు రాత్రి భోజనమును యేసు స్థాపించినప్పుడు, ఆయన "ద్రాక్షసారాయిని" సూచించియున్నట్టయితే (మత్తయి 26:28, 29), ఆయన "*oinos*" అనే పదమును ఉపయోగించియుండేవాడే. ఇది "ద్రాక్షసారయికి" సాధారణ పదము, ఎఫెసీయులకు 5:18లో ఉపయోగించినట్లు: "మరియు మద్యముతో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు." "ద్రాక్షరసము" పులిసినదో పులియనిదో తెలుపబడలేదు. త్రాగు బోతులకు కలుగు శోధనను బట్టి మరియు దాక్షాసారయిని త్రాగుటను వ్యతిరేకించువారి మనస్సాక్షినిబట్టి పులియని దాక్షరసమును ఉపయోగించుట శ్రేష్ఠము.

"ద్రాక్షరసము" ద్రాక్షపండ్ల రసమునుండి వచ్చు ఉత్పత్తిని తెలుపును; అందువలన, ఏ ఇతర రసము లేదా పానీయము ప్రభువు రాత్రి భోజనములో ఉపయోగించరాదు. యేసు గిన్నె పట్టుకొని దీనిని "చేయండి"; అనగా ద్రాక్షపండ్ల రసమును తీసుకొనుమని, "నన్ను జ్ఞాపకము చేసికొనుటకు చేయమని" (1 కొరింథీయులకు 11:25; మత్తయి 26:28, 29). ద్రాక్షరసము మాత్రమే ఆయన గిన్నెలో ఉండెను. "దీనికి" ఎక్కువ లేదా తక్కువ చేసేవారు యేసు చేసినట్లు చేయుటలేదు.

ప్రభువు రాత్రి భోజనము ఆచరించునప్పుడు ఈ క్రింది అలవాట్లను విసర్జించాలి:

- యేసు ఉపయోగించిన పానము గాక మరొక దానిని ఉపయోగించుట, ద్రాక్షసోడా గాని, ఇతర ఏ రసమైనా గాని లేదా ఇతర ఏ పానీయమైన ఉపయోగించ కూడదు.

- ద్రాక్షరసానికి ఇతర రసాలు కలుపుట విసర్జించాలి.
- రొట్టెను తినినప్పుడు మాత్రమే, గిన్నెలోని పానీయము త్రాగాలి.

### సారాంశము

ప్రభువు రాత్రి భోజనములో పులియని రొట్టె మరియు ద్రాక్షరసము ఉండాలి. ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందే సంఘములోని బాప్తిస్మము పొందిన ప్రతి సభ్యుడు వాటిని తీసుకోవాలి. యేసు ఉపయోగించిన పద్ధతి ఉపయోగించుట క్షేమకరమైయున్నది. ఏ మార్పులు చేర్పులు అంగీకరించబడవు.

---

సూచనలు

[1]David G. Burke, "Fruit," *The International Standard Bible Encyclopedia,* ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982), 2:365. [2]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and other Early Christian Literature,* 3d ed., rev. and ed. Frederick W. Danker (Chicago: University of Chicago Press, 2000), 54.